


# ఈ అదృష్టం నాకొద్దు

- నామాల రవీంద్ర సూరి

**"నాన్నా పదకొండవుతోంది... టీవీ కట్టేసి వెళ్లి పడుకో నాన్నా. ముందు గది నుంచి ఆమాట విన్పించగానే హాల్లో టీవీ చూస్తున్న ఆనందరావు ఇంట్రస్టింగ్ ప్రోగ్రామ్ వస్తుంది పది నిమిషాలు చూసి పడుకుంటాను లేరా!" అన్నాడు.**

ఆనంద్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా పనిచేసి ఈమధ్యే రిటైరయి ఇంట్లో ఉంటున్నాడు.

కొడుకు, కోడలు ఇద్దరూ ఉద్యోగానికి వెళ్లిపోతారు. మనుమడు, మనుమరాలు ఇద్దరూ స్కూలుకు వెళ్తారు. ఈమధ్యనే భార్య పోవడంతో ఆనందరావు ఆనందం ఆవిరైపోయింది.

"ఆనందరావుకు టీవీ..., టీవీకి ఆనందరావు..."

24 గంటల్లో దాదాపు 17 గంటలు ఆ టీవీ మాట్లాడ్తూనే ఉంటుంది.

"సత్యానికి దగ్గరగా... అనే రియాలిటీ షో వస్తోంది..."

ఆనందరావు ఆసక్తిగా చూస్తూన్నాడు.

ఎలాంటి ప్రశ్న అడిగినా నిజమే. చెప్పాలి! అబద్ధం చెబితే మిషన్ కనిపెడ్తుంది.

"సెలబ్రిటీ వచ్చి కూర్చుంది..."

ఎదురుగా ఉన్న యాంకర్‌కి ప్రేక్షకులకి తనను తను పరిచయం చేసుకుంది... తను పేరుగాంచిన మోడల్... ఓ సెలబ్రిటీ రహస్య విషయాలు తెలుసుకోవడానికి ప్రజలు ఎంతో ఉత్సాహం చూపిస్తారు. ఆ మోడల్‌ను అడిగిన మొట్టమొదటి ప్రశ్న "శారీరకంగా ఎంతమంది మగవాళ్లతో సంబంధం ఉంది?" అని అడిగారు... ఆ మోడల్ ఆ ప్రశ్నకి దాదాపు పది నిమిషాలు ఆలోచించింది... జనరల్‌గా ఆ ప్రశ్నకి పెళ్లికాని ఏ స్త్రీఐనా ఠక్కున ఆన్సర్ చెప్తోంది. పది నిమిషాలు ఆలోచించాక పదిహేను మందితో అని జవాబు చెప్పింది. ఆమె చెప్పిన జవాబు కరక్టే అని రెండో ప్రశ్న అడిగారు.

"పెళ్లయ్యాక కూడా వాళ్లతో సంబంధం కొనసాగిస్తారా!"

"లేదు" అని ఠక్కున జవాబు చెప్పింది.

కానీ ఆమె చెప్పిన ఆన్సర్ తప్పు అవడంతో ఎలిమినేట్ అయ్యింది.

మరో "పార్టిసిపెంట్" వచ్చి తననుతను పరిచయం చేసుకుని యాంకర్‌కి ఎదురుగా కూర్చుంది... ఆమె ఫ్యామిలీ సైతం పక్కనే కూర్చున్నారు.

"మీరేం చేస్తారు?"

"నేనో నటిని."

"మీది లవ్ మారేజా!?"

అవును...

మీ లవ్వుకు ముందు మీకెవరితోనైనా శారీరక సంబంధం ఉందా!

"ఉంది"?

పక్కనే ఉన్న ఆమె తల్లి తల దించుకుంది? తండ్రి తల పట్టుకున్నాడు.

"ఆ విషయం మీ భర్తకి తెలుసా?"

"తెలుసు కాబట్టే విడిపోయాం."

"విడిపోయాక మీ జీవితంలోకి ఏ మగాడైనా వచ్చాడా!?"

"వచ్చాడు! అతడు నాకన్నా పదియేళ్లు చిన్న"!

"అతన్ని పెళ్లిచేసుకుంటారా!"

"లేదు". అతడు నాకవసరం... నేను అతడికి అవసరం అంతే!

ఆ ప్రోగ్రామ్ చూస్తున్న ఆనందరావుకి కోపం వస్తుంది కానీ చూస్తున్నాడు... ఛానెల్ ఛేంజ్ చేయలేకపోతున్నాడు.

"ప్రోగ్రామ్ అయిపోగానే వెళ్లి పడుకున్నాడు ఆనందరావు"

మరునాడు ఉదయం పేపర్ తిరగేస్తున్న ఆనందరావుకు ఆసక్తి కలిగి అయ్యో అనిపించే న్యూస్ కన్పించింది.

రాత్రి ప్రోగ్రామ్‌లో సిగ్గువిడిచి ఆవిడ చెప్పిన నగ్నసత్యాలకు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు.

ఆనందరావుకు ఆ న్యూస్ ఆసాంతం చదవాలనిపించలేదు... రేటింగ్ కోసం టీవీవాళ్లు రియాలిటీ షోలు కండక్ట్ చేస్తూ మనుషుల ఎమోషన్స్‌తో ఆడుకుంటున్నారనిపించింది...

ఎవ్వరైనా ఈ రియాలిటీ షోలను బ్యాన్ చేయిస్తే బావుండేది అనుకున్నాడు ఆనందరావు.

మిట్ట మధ్యాహ్నం ఇంట్లో ఆనందరావు టీవీతో ఆడుకుంటున్నాడు...

"ఆట ఆడితే అదృష్టమంతులు"అనే రియాలిటీ షో చూస్తున్నాడు. పదేళ్ల నవీన్ ఆట ఆడి అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వచ్చాడు... నవీన్ తండ్రి నారాయణ మాట్లాడ్తూ...

"నేను చాలా దురదృష్టమంతుడినండీ! చాలా వ్యాపారాలు పెట్టాను.. ఏదీ నాకు కలిసిరాలేదు. నాకు ఉద్యోగం అంటూ లేదు... ప్రతిరోజూ పని ఉంటుందన్న గ్యారంటీ లేదు. నవీన్ మా జీవితాలను మారుస్తాడనే ఆశతో బతుకుతున్నాం" అని చెప్పగానే...

"మీ నవీన్‌కు ఎంత డబ్బు రావచ్చని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు"? అని యాంకర్ అడగ్గానే...

వెంటనే నవీన్ తండ్రి నారాయణ పది లక్షలు అంటూ సమాధానం చెప్పాడు. వస్తే... ఆ డబ్బు ఏం చేస్తారు అడిగాడు యాంకర్.

దాదాపు ఐదు లక్షలు అప్పు ఉందండి అది తీర్చేస్తారు... మరో ఐదు లక్షలు వాడి పైచదువులకోసం ఖర్చుచేస్తానని నారాయణ చెప్పాడు.

ఒకవేళ రాకపోతే! యాంకర్ అడగ్గానే...

"నాకిక చావే శరణ్యం" అండీ అన్నాడు నారాయణ.

యాంకర్ ఏమాత్రం ఆశ్చర్యపోలేదు. ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నారంటూ ఠీవీగా అడిగాడు.

ఈ ప్రోగ్రామ్‌కి నవీన్ సెలక్టయ్యాడని తెలిసి ఎలాగూ

డబ్బు వస్తుందని చాలా అప్పుచేసానండి... ఇందులో వాడికి అదృష్టం లేదంటే ఇక మాకు చావే గతి...! చెప్పాడు నారాయణ...

నవీన్ మీ డాడి సమాధానం విన్నావుకదా! నీ ఫీలింగేంటి? నవీన్ కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి...?

నవీన్ ఎందుకేడుస్తున్నాయి... ఆ కన్నీళ్లతో మీ నాన్న వైపు చూసి ధైర్యంగా ఆడతాను... పది లక్షలు గెలుస్తాను అని చెప్పు అని యాంకర్ అనగానే పదేళ్ల నవీన్ ఏడుపును ఆపుకుంటూ తండ్రి వైపు చూస్తూ "నాన్నా... నువ్వు ఛస్తానని చెప్పకు నాన్నా! నేను ఎలాగైనా గెలుస్తాను అన్నాడు... నవీన్ ఏడుస్తూ తండ్రికి ఓదార్పు మాటలు చెప్తూంటే గ్యాలరీలో కూర్చున్న చాలామందికి అప్రయత్నంగా వాళ్ల కళ్లు ఏడ్చేశాయి."

"యాంకర్ ఆట గూర్చి చెప్తున్నాడు... ఇక్కడి పది నెంబర్స్ ఉన్నాయి ఒక్కో నెంబర్‌లో ఒక్కో ఎమౌంట్ ఉంటుంది. చివరకు మిగిలిన నెంబర్‌లో ఏ ఎమౌంట్ ఉంటుందో అది నీకు..."

పది ఎమౌంట్స్ ఈ విధంగా ఉంటాయి... ఒక నెంబర్‌లో ఒక రూపాయి మరో నెంబర్‌లో ఐదు రూపాయలు.. మూడో నెంబర్‌లో వెయ్యి... నాలుగో నెంబర్‌లో లక్ష ఐదో నెంబర్‌లో కారు ఆరో నెంబర్‌లో జీరో ఇంకో నెంబర్‌లో పది లక్షలు మరో నెంబర్‌లో పాప్‌కార్న్ ఇంకో దాంట్లో వంద రూపాయలు చివరగా దురదృష్టపురింగు ఉంటుంది... ఈ మొత్తం పది బాక్స్‌లలో గిఫ్ట్సగానీ... ఎమౌంట్ గాని జంబ్లింగ్ సిస్టమ్‌లో ఉంటుంది...

నువ్వు ఏది కోరుకుంటే ఆ నెంబర్ తెరిచి చూస్తాము... చివరగా తెరిచిన దాంట్లో మిగిలిన మొత్తం నీ అదృష్టం... ఇక మొదలెడదామా అన్నాడు యాంకర్...

నవీన్ నవ్వుతూ నాలుగు నెంబర్ చెప్పాడు... అందులో ఐదు రూపాయలు వచ్చాయి ఆనందపడ్డాడు...

"నవీన్ బాగా ఆడుతున్నావ్ అన్నాడు యాంకర్..."

"నవీన్ మరో నెంబర్ చెప్పాడు" అందులో ఐదు లక్షలు వచ్చాయి...

"ఠక్కున తలపట్టుకున్నాడు నవీన్."

"నవీన్ ఏంటి నీ ఫీలింగ్ అన్నాడు. యాంకర్..."

నవీన్ తండ్రివైపు చూశాడు... తండ్రి తల దించుకొని ఉన్నాడు.

"నవీన్ మరో నెంబర్ చెప్పాడు. కారు వచ్చింది... గట్టిగా కళ్లు మూసుకుని మోకాళ్లపై కూలబడ్డాడు నవీన్..."

"యాంకర్ హుందాగా దగ్గరికి వస్తూ... నవీన్ ఎందుకు ఇలా ఆడుతున్నావ్. మీ డాడీ నీపై ఎంతో ఆశపెట్టుకున్నాడు... నువ్వు గెలవకపోతే, మీ డాడీ ఏం చేస్తానన్నాడో తెలుసుకదా? అది గుర్తుపెట్టుకుని

నవీన్ వణికిపోతున్నాడు... ఏడుస్తున్న తండ్రిని చూస్తున్నాడు. మళ్లీ దేవున్ని వేడుకొని నెంబర్ మార్చి చెప్పాడు... మెల్లిమెల్లిగా నెంబర్ తీయబోతుండగా నవీన్ తట్టుకోలేక కళ్లు మూసుకున్నాడు.



ఆడు? నవీన్ దురదృష్టం పెద్ద ఎమౌంట్ అన్నీ ముందే వెళ్లిపోయాయి. చివరగా రెండే రెండు మిగిలాయి... ఒక దాంట్లో ఒక రూపాయి మరో దాంట్లో పది లక్షలు...

ఇప్పుడు నవీన్ చెప్పబోయే నెంబర్‌పైనే వాళ్ల జీవితాలు ఆధారపడి ఉన్నాయి.

పదేళ్ల నవీన్‌కు ఏది కోరుకోవాలో తెలియక నరాలు చిట్లిపోయే ఉత్కంఠ కలుగుతోంది. దానికితోడు యాంకర్ దగ్గరికి వస్తూ... "నవీన్ ఒక్కసారి మీ నాన్న వైపు చూడు...వెళ్లి ఆయన దగ్గర బ్లెస్సింగ్ తెచ్చుకో... నీ ఇష్టదైవాన్ని కోరుకో... నీ అదృష్టం నీవెంటే ఉందా! లేదా తెలుసుకునే క్షణం... మీ నాన్న జీవితం నీ అదృష్టంపై ఆధారపడి ఉంది. ఆలోచించు అంటున్నాడు... నవీన్‌కు రక్తప్రసరణ పెరుగుతోంది... ఏది చెప్పాలో తెలియక తల నొప్పి పుడ్తోంది. వస్తున్న ఏడుపును ఆపుకుంటూ కళ్లుమూసుకొని ఒక నెంబర్ చెప్పాడు... యాంకర్ అదే నెంబర్! మళ్లీ ఆలోచించు నీకు ఇంకో అవకాశం ఇస్తున్నాను కావాలంటే మార్చుకో... నవీన్ వణికిపోతున్నాడు... ఏడుస్తున్న తండ్రిని చూస్తున్నాడు. మళ్లీ దేవున్ని వేడుకొని నెంబర్ మార్చి చెప్పాడు... మెల్లిమెల్లిగా నెంబర్ తీయబోతుండగా నవీన్ తట్టుకోలేక కళ్లుమూసుకున్నాడు. యాంకర్ దగ్గరికి వచ్చి... చూడు... నవీన్ నువ్వు చూస్తేనే అది ఓపెన్ అవుతుంది అంటున్నాడు. నవీన్ ముఖమంతా చెమటలతో నిండిపోయింది... నరాలు చిట్లిపోయి రక్తం బయటికి వస్తుందా అన్నంత ఉత్కంఠ... నవీన్ తండ్రి వైపు దీనంగా చూశాడు... అది ఓపెన్ అవుతుండగా వద్దూ... ఈ అదృష్టం నాకొద్దు దాన్ని ఓపెన్ చేయకు అని అక్కడే ఉన్న దీపపుదిమ్మెతో కడుపులో పొడుచుకున్నాడు నవీన్... నన్ను క్షమించు నాన్నా నేను దురదృష్టవంతుడిని... నా దురదృష్టానికి నిన్ను బలిచేయలేను అంటూ రక్తం మడుగులో పడిపోయాడు.. నవీన్...

అందరూ ఆశ్చర్యంతో చూస్తుండగా యాంకర్ పారిపోయాడు. టీవీ చూస్తున్న ఆనంద్‌రావు షాక్‌లో ఉండిపోయాడు... ఆ ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్ కమ్ యాంకర్ ఎవరో కాదు ఆనందరావు కొడుకే...

నవీన్ టెన్షన్ తట్టుకోలేక తొందరపాటుతో పొడుచుకున్నాడు... కానీ అతడికి పది లక్షల బహుమానం వచ్చింది...

చావుతో చెలగాటం ఆడే ఆటలను రియాలిటీ షోలతో ఎమోషన్స్‌ను దెబ్బతీయకండి...

టీవీలు చూస్తున్న ప్రజలారా నవీన్‌లా మారకండి...

★


రచయిత చిరునామా:

నామాల రవీంద్ర సూరి

ఇ.నెం.5-58/1/2

హెచ్.ఎస్.దర్గా, గోల్కొండ పోస్ట్,

హైదరాబాద్-8.





